## మిలిటరీ ఇంజినీరింగ్ అధికారుల పర్యటన



తిలక్‌నగర్‌లో మహిళలతో మాట్లాడుతున్న అధికారులు

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 7 : మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అధికారులు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రాజీవ్‌నగర్, తిలక్‌నగర్ వార్డులో క్షేత్రస్థాయిలో పర్యటించారు. పట్టణాల్లోని పౌరులకు స్థానిక సంస్థల ద్వారా, ప్రభుత్వం ద్వారా అందుతున్న సేవలపై 25 మంది మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ సిబ్బందికి రెండు రోజుల అవగాహన సదస్సులో భాగంగా శుక్రవారం పలు అంశాలపై వివరించారు. మురుగు వాడల అభివృద్ధి, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పౌరసేవా కేంద్రాల పనితీరు, ఈసేవ, ప్రజాఫిర్యాదుల పరిష్కారం, వైద్యసేవలు, పాఠశాల విద్య తదితర అంశాలను మిలిటరీ అధికారులు పరిశీలించారు. వారి అనుమానాలను నేరుగా ప్రజలనే అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం విషయంలో తీసుకుంటున్న చర్యలు, ఘన, ద్రవ పదార్థాల సేకరణ, డంపింగ్‌యార్డుల నిర్వహణ, పారిశుధ్య కార్మికులు పనిచేసే విధానం, పచ్చదనం, పరిశుభ్రత అంశాలను వారు పరిశీలించారు. వారి వెంట మున్సిపల్ మేనేజర్ విజయ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉదయ్‌కిరణ్, మెప్మా టీఎంసీ చంద్రయ్య, సీవో సరోజ, ఆర్పీలు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి



గోలేటిలో వినోద్‌జైస్వాల్‌కు నియామక పత్రం దుర్గం రవీందర్

రెబ్బెన, ఫిబ్రవరి 7 : తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషిచేస్తానని ఆ ఫోరం రాష్ట్ర కో కన్వీనర్ దుర్గం రవీందర్, ఆసిఫాబాద్ నియోజకవర్గ కన్వీనర్ అజ్మీరా బాబురావు పేర్కొన్నారు. రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన వినోద్‌జైస్వాల్‌ను నియమించి గోలేటిలో శుక్రవారం నియామక పత్రం అందించినట్లు తెలిపారు. ఉద్యమకారులు తోట లక్ష్మణ్, బొమ్మినేని శ్రీధర్, రాయిళ్ల నర్సయ్య, అక్కేవార్ దయాకర్ ఉన్నారు.


## PUBLIC NOTICE

This is to inform the General Public, Banks and all financial institutions that one KONGA VIJAYA LAXMI, W/o.SAMPATH KUMAR Age: 45 yrs. House wife. H.NO.1-14-587. Dwaraka Nagar, kagaz nagar, Komaram bheem Asifabad Dist. Who approached my client Bank I.e. Indusind Bank, Mancherial Branch for availing LOAN facility by producing Registered gift deed Bearing Document No. 1930/2024, Dt:20.12.2024 Registered Before SRO. Asifabad executed by KONGA SAMPATH KUMAR S/o. BHUMAIAH, In favour of KONGA VIJAYA LAXMI. The below mentioned schedule property with boundries.

**SCHEDULE OF PROPERTY**

House bearing No. 1-14/587 Kagaz Nagar Muncipality, constructed in house flat admeasuring land to an extent of 166.66 SQ. YRDS. = 139.34 Sq.mtrs. Situated it Kothapeta (Kagaznagar) within the limits of Kagaznagar Muncipality, Komaram bheem Asifabad Dist with the following boundries.
East : Open plot of V. Srinivas
West: House of V. Ramulu
North House of Sabbaani Narayana
South: 25 feets Raod

Hence, the General Public, Banks and all financial institutions hereby informed that whoever. having any objections.claims.rights or any sort of right/objections over the said Document Property, they may write, or submit alongwith documentary proof in support of the same to the undersigned within (7) days mu client will deal with the property and creat charge with Bank bu mortgaging the above property

Sd/- **PALLE RAJANI, KURMA SRINIVAS G. SNIGDHA RANI & K. ADITYA**
Advocates Mancherial.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**

I, **CHITRALWAR MAHENDER** (Old Name) S/o. CHITRALWAR NARAYAN R/o. H.No. 2-1-128, Gujrigalli, Bhainsa, Dist. Nirmal, is hereby declare that Change my name as **"CHITRALA MAHENDER"** (New name) as per all indentification proofs, holding passport No. J0237427 Dt. 26-07-2010 to 25-07-2020 issued at Hyderabad, hence declare.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677


# నాణ్యమైన వైద్యం అందించాలి

### కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఫిబ్రవరి 7: జిల్లా ప్రధాన దవాఖానకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని దవాఖానను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి, వివరాలు తెలుసుకోవడంతో పాటు, మందుల పంపిణీపై సమాచారం తీసుకున్నారు. తర్వాత ప్రసవాల గురించి వాకబు చేసి, వివరాలు అడిగారు. ప్రభుత్వం పేదల వైద్యానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని, వాటిని క్షేత్రస్థాయిలో అందేలా సిబ్బందికి సూచించారు. జిల్లాలో జరిగే ప్రతీ ప్రసవం దవాఖానలోనే జరిగేలా వైద్య సిబ్బంది చూడాలన్నారు. గర్భిణులను గుర్తించి, వారికి తొమ్మిది నెలల పాటు, అవసరమైన పౌష్టికాహారం అందించడంతోపాటు, సుఖప్రసవానికి సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అనంతరం డయాలసిస్ సెంటర్‌ను సందర్శించి, అక్కడి రోగులతో మాట్లాడారు. వారికి సరైన సౌకర్యాలు అందించాలన్నారు. ప్రతిష్టాత్మకంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులపై ఉంటుందన్నారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న 320 పడకల దవాఖాను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ ప్రవీణ్, ఇతర సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

# డయేరియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మంచిర్యాల జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజ్

చెన్నూర్, ఫిబ్రవరి 7 : చెన్నూర్ పట్టణంలో డయేరియా ప్రబలుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజ్ సూచించారు. పట్టణంలోని డయేరియా ప్రబలుతున్న పలు వార్డుల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో వైద్యులు, మున్సిపాల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మెల్యే కాలనీ, బట్టిగూడెం, జెండావాడ, లైన్‌గడ్డ కాలనీల్లో డయేరియా సోకిందన్నారు. రోజుకు 6 నుంచి 10 మంది డయేరియా సోకి చికిత్స కోసం దవాఖానకు వస్తున్నారని వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంటింటికీ తిరిగి పరిస్థితిని సర్వే చేస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని వెల్లడించారు. పట్టణానికి తాగునీరు సరఫరా అవుతున్న బతుకమ్మ వాటర్ పైపులైన్ లీకేజీలను చెక్ చేయాలని మున్సిపాల్ అధికారులకు సూచించారు. అలాగే బతుకమ్మ వాగు వాటర్ సంప్‌తో పాటు, మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి, క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే బతుకమ్మ వాగు, మిషన్ భగీరథ నీటిని పరీక్షలకు పంపించామని తెలిపారు. అలాగే పట్టణంలోని వాటర్‌ప్లాంట్ల నుంచి కూడా నీటిని పరీక్షలకు పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు కాచి, వడబోసిన నీటినే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి అమృత, ప్రోగ్రాం అధికారి ప్రసాద్, దవాఖాన సూపరింటెండెంట్ సత్యనారాయణ, మున్సిపాల్ కమిషనర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజ్

**బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ**

డయేరియా బాధితులు ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతుండగా, వారిని ఎమ్మెల్యే వివేక్ పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

## అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



జాగ్రత్తలు వివరిస్తున్న సీడబ్ల్యూఎస్ నరేంద్రన్ కోదండపాణి

జన్నారం, ఫిబ్రవరి 7 : కవ్వాల్ టైగర్ జోన్ పరిధి 29 రేంజ్ కార్యాలయ ఎఫ్ఆర్వోలకు శుక్రవారం మండల కేంద్రంలోని అటవీశాఖ టీడీసీ సెంటర్‌లో ఎఫ్‌డీపీ శాంతరాం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలను ముందుగా గుర్తించి, సంఘటనా స్థలానికి ఎలా వెళ్లాలి.., ఎలా నివారించాలనే దానిపై ప్రత్యక్షంగా చూపించారు. కొండలపై, కొండల కింద ప్రమాదం జరిగినప్పుడు తీసుకునే చర్యలను వివరించారు. ఎఫ్ఆర్వోలు తమ రేంజ్ పరిధిలో డీఆర్వో, సెక్షన్, బీట్ అధికారులకు శిక్షణ ఇచ్చి, అడవుల రక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఎఫ్‌వో శివ్ ఆశిష్ సింగ్, సెంట్రల్ వైల్డ్‌లైఫ్ స్టడీస్(సీడబ్ల్యూఎస్)బెంగళూర్‌కు చెందిని డాక్టర్ నరేంద్రన్ కోదండపాణి, ఎఫ్‌డీవోలు, ఎఫ్ఆర్వోలు కారం శ్రీనివాస్, సుష్మారావు, అప్పలకొండ, సుభాష్ అత్తె పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో విద్యార్థుల ప్రతిభ



కాంస్య పథకం సాధించిన సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థులు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 7 : ఎస్‌జీఎఫ్ అండర్ 14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో బెల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ దూట శ్రీధర్ తెలిపారు. మెదక్ జిల్లాలో గత నెల 29 నుంచి ఈ నెల 1 వరకు జరిగిన 68వ రాష్ట్రస్థాయి క్రీడల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు కాంస్య పతకం కైవసం చేసుకున్నది. ఈ జట్టులో బెల్లంపల్లికి చెందిన ఏ శ్రీహర్షవర్ధన్, డీ విశ్వతేజ, బీ వర్షిత్, ఎస్ సంకీత్ సాయి, బీ రిషేంద్ర వర్మ, ఎన్ రూషికేష్, డీ అసిత్ ఉన్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయ బృందం, హౌస్ మాస్టర్ మల్లికార్జున్, ప్రేమలత, వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్, ముచ్చకుర్తి రాజశేఖర్ పాల్గొన్నారు.

## విద్యార్థికి ఏసీపీ అభినందన



రిషి చరణ్‌తేజ్‌ను అభినందిస్తున్న ఏసీపీ రవికుమార్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 7 : అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ (భోపాల్)లో సీటు సాధించిన ఆకునూరి రిషి చరణ్ తేజ్, తల్లిదండ్రులు రాజ్‌కుమార్, గంగాభవానీని శుక్రవారం ఏసీపీ రవికుమార్ అభినందించారు. మంచి లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో ఆ లక్ష్యాన్ని సాధించాలని ఆయన సూచించారు. సివిల్స్ చేయాలనే లక్ష్యంతో సీటు సాధించడం బెల్లంపల్లికి గర్వకారణమన్నారు. సివిల్స్ సాధించి బెల్లంపల్లి పట్టణానికి, తల్లిదండ్రులకు పేరు తేవాలని ఆకింక్షించారు.

## అంతర్జాతీయ క్రీడాపోటీల్లో ప్రతిభ



అవార్డు అందుకుంటున్న సంజీవ్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 7 : అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో మండలంలోని చంద్రవెల్లి గ్రామానికి చెందిన రాసకొండ సంజీవ్ ప్రతిభ చూపాడు. 1 నుంచి 5వ తేదీ వరకు న్యూఢిల్లీలోని కేడీ జాదవ్ ఇండోర్ స్టేడియం ఐజీ కాంప్లెక్స్‌లో జరిగిన ఏడో వాకో అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ రిఫ్రి సెమినార్‌లో పాల్గొని సర్టిఫికెట్, అవార్డు సాధించాడు. వాకో ఇండియా కిక్ బాక్సింగ్ అధ్యక్షుడు సంతోష్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సంజయ్, తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి మహిపాల్ సంజీవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## అల్బెండజోల్ మాత్రలు వేయించాలి

లింగాపూర్, ఫిబ్రవరి 7 : చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలను తప్పకుండా వేయించాలని మండల వైద్యాధికారి మధూకర్ తెలిపారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ దవఖాన ఆవరణలో శుక్రవారం నులి పురుగుల నివారణపై అంగన్‌వాడీ, ఆశ, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలల పిల్లలను గుర్తించి, మాత్రలు వేయించాలని సూచించారు. సూపర్‌వైజర్లు ప్రకాశ్, దత్తారాం, ఎల్‌టీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌లో విఫలమైన మిల్లులపై కొరడా

మంచిర్యాల (ఏసీసీ), ఫిబ్రవరి 7 : సీఎంఆర్ సకాలంలో అందించకుండా 20 మిల్లుల యజమానులు డిఫాల్టర్లుగా తేలారని మంచిర్యాల జిల్లా పౌరసరఫరా శాఖ మేనేజర్ శ్రీకళ శుక్రవారం తెలిపారు. ఇప్పటికే దాడులు చేసి, 16 క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సకాలంలో ఇవ్వని మిల్లర్ల బకాయిలు, జరిమానాలు తదితరాలు కలుపుకొని జిల్లావ్యాప్తంగా రూ.133.78 కోట్లు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందని తెలిపారు. బకాయిలు ఉన్న అందరిపై ఆర్ఆర్ యాక్ట్ ప్రయోగించి, కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.


## 'మా షాపులో ప్రవేశం లేదు'

జన్నారం, ఫిబ్రవరి 7 : 'అటవీ శాఖ వారికి మా షాపులో ప్రవేశం లేదు. ఎలాంటి వస్తువులు ఇవ్వబడవు..' అంటే ఓ ఫ్లెక్సీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. కవ్వాల్ టైగర్ రిజర్వ్ జన్నారం అటవీ డివిజన్ ప్రధాన రహదారిపై చెక్‌పోస్టుల వద్ద రాత్రివేళల్లో వాహనాల రాకపోకలను అటవీ శాఖ నిషేధించింది. దీంతో పాటు, పలువురిపై అటవీ శాఖ అధికారులు దాడులు చేశారు. ఈ నేపథ్యంలో ఆంక్షలు ఎత్తివేయాలని అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలు చేస్తున్న తరుణంలో ఈ ఫ్లెక్సీ సోషల్ మీడియాలో వైరల్ కావడం చర్చనీయంశంగా మారింది.

## వాలీబాల్ కిట్ అందజేత

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 7 : మండలంలోని డబ్బా గ్రామంలో శుక్రవారం శ్రీ శివ రామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీలోని యువకులకు ఎస్ఐ ఇస్లావత్ నరేశ్ వాలీబాల్ కిట్ అందజేశారు. క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందించడంతో పాటు, పోటీతత్వం పెంచుతాయని పేర్కొన్నారు. యూత్ అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్, కుమ్రం పరదేశి, జాగిరి శ్రీశైలం, విలాస్, జుమిడి సాగర్, దినేశ్, సంతోష్, మున్నాభాయ్, నగేశ్, హరీశ్, ప్రభాకర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేకాధికారిగా దుర్గా ప్రసాద్



నర్సరీని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి దుర్గాప్రసాద్

దండేపల్లి, ఫిబ్రవరి 7 : దండేపల్లి మండల ప్రత్యేకాధికారిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. డీఎస్సీడీవో పీ రవీందర్ రెడ్డి స్థానంలో ఇక్కడికి వచ్చారు. అనంతరం తాళ్లపేట, రాజుగూడ జీపీలను సందర్శించారు. డంప్‌యార్డులు, నర్సరీలను తనిఖీ చేశారు. ఈయన వెంట ఎంపీడీవో ప్రసాద్, ఆయా జీపీల కార్యదర్శులు సత్తయ్య, మౌనిక, సిబ్బంది ఉన్నారు.

## సామాజిక మాధ్యమాలతో జాగ్రతగా ఉండాలి



విద్యార్థినులతో కలిసి ర్యాలీ తీస్తున్న షీటీం సభ్యులు

దహెగాం, ఫిబ్రవరి 7 : ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాలతో జాగ్రత్తగా ఉండాలని షీ టీమ్ సభ్యులు రమాదేవి, సునిత పేర్కొన్నారు. మండలంలోని ఇట్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ క్రైమ్ నంబర్ 1930తో పాటు, షీ టీం నంబర్ 87126 0565కి కాల్ చేయాలని సూచించారు. హెచ్‌ఎం వీరశంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్థలం కేటాయించాలి



తహసీల్దార్ వనజారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జైపూర్, ఫిబ్రవరి 7 : జైపూర్ మండలకేంద్రంలో సావిత్రిబాయి పూలే విగ్రహ నిర్మాణానికి స్థలం కేటాయించాలని బీఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారం తహసీల్దార్ వనజారెడ్డికి వినతిపత్రం అందించారు. బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బల్మూరి అరవిందరావు, సీనియర్ నాయకులు ఆర్నె సమ్మయ్య, జాడి ఏసయ్య, ఆసంపల్లి రాజమల్లు, రాంటెంకి లింగస్వామి, సోషల్‌మీడియా ఇన్‌చార్జి దూట రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు



రాజీవ్‌నగర్‌లో అక్రమ నిర్మాణాలు తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

తాండూర్, ఫిబ్రవరి 7 : అక్రమ నిర్మాణాలు చేపడితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహసీల్దార్ వీవీఆర్‌కేడీ ప్రసాద్ హెచ్చరించారు. రాజీవ్‌నగర్ పంచాయతీలో శుక్రవారం రోడ్లపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను సిబ్బందితో తొలగింపజేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. గిర్దావర్ ఎజాజుద్దీన్, కార్యదర్శి రమాదేవి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అటవీ శాఖ ఆంక్షలు ఎత్తివేయాలి



డీఎఫ్‌వో శివ్ ఆశిష్ సింగ్‌కు వినతిపత్రం ఇస్తున్న వాహనదారులు

జన్నారం, ఫిబ్రవరి 7 : అటవీ శాఖ ఆంక్షలను ఎత్తివేయాలని కోరుతూ మండల వాహనదారులు, వ్యాపారులు మంచిర్యాల డీఎఫ్‌వో శివ్ ఆశిష్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. రాత్రి 9 గంటల తరువాత వాహనాలను అనుమతించకపోవడంతో ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్, బాబా, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## బస్టాండ్‌కు స్థలం కేటాయించాలి

దహెగాం, ఫిబ్రవరి 7 : మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని యువకుల ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కవితకు వనతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, నిర్మాణానికి అనువైన స్థలం కేటాయించాలని కోరారు. కొడయ్య, విఘ్నేశ్, సృజన్, ప్రదీప్, రాకేశ్, మహేశ్, సత్యనారాయణ, సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ట్యాంక్ కవర్‌లో నగదు చోరీ

బెల్లంపల్లి, ఫిబ్రవరి 7 : బైక్ ట్యాంక్ కవర్‌లో ఉంచిన నగదును పట్టపగలే ఆగంతకులు దొంగిలించిన ఘటన బెల్లంపల్లిలో కలకలం రేపింది. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య తెలిపిన వివరాల ప్రకారం.. బెల్లంపల్లి మండలం బట్వానపల్లి గ్రామానికి చెందిన దుర్గం వెంకటస్వామి తన అన్న కూతురు వివాహం కోసం శుక్రవారం స్థానిక ఎస్‌బీఐ బ్యాంక్‌లో రూ. 4.40 లక్షలు డ్రా చేశాడు. ఇంటికి వెళ్తుండగా, మార్కెట్ ఏరియాలో బైక్ ట్యాంక్ కవర్‌లో నగదు పెట్టి, కూరగాయలు కొనేందుకు నూతన మార్కెట్‌లోకి వెళ్లాడు. ఒక్కసారిగా ఆగంతకులు నంబర్ ప్లేటులేని వాహనంపై వచ్చి, వెంకటస్వామి నిలిపి ఉంచిన బైక్‌లోని నగదు ఎత్తుకెళ్లారు. బాధితుడు దుర్గం వెంకటస్వామి వెంటనే వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా, బ్యాంకులో డబ్బు డ్రా చేసినప్పటి నుంచి ఆగంతకులు వెంకటస్వామిని వెంబడించినట్లు తెలిసింది. నగదు దొంగిలించిన చిత్రాలు బెల్లంపల్లి బజార్ ఏరియాలోని సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆగంతకులు నంబర్ ప్లేట్‌లేని బైక్‌పై పాత బస్టాండ్ వైపు ప్రధాన రోడ్డుపై వెళ్లిన చిత్రాలు సీసీ కెమెరాలకు చిక్కాయి. సీసీ కెమెరాల నిశిత పరిశీలనతో పాటు, ఎస్‌హెచ్‌వో బ్యాంకుకు వెళ్లి విచారణ చేపడుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఒకరికి జైలు శిక్ష

దండేపల్లి, ఫిబ్రవరి 7 : దండేపల్లి మండలం రాజుగూడ జీపీ పరిధి కుంటలగూడ(కట్ట)కు చెందిన మొడితె లింగయ్యకు నెల 29 రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జి అసదుల్లా శరీఫ్ శుక్రవారం తీర్పునిచ్చినట్లు సీఐ అల్లం నరేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 2018, అక్టోబర్ 11న కుంటలగూడ(కట్ట)లో ఏదుల రమేశ్ కుటుంబ సభ్యులు బతుకమ్మ ఆడి ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో తమ ఇంటి వద్ద బతుకమ్మ ఆడకుండా వేరే చోట ఎలా ఆడనిస్తావని ఆగ్రహం వ్యక్తం చేస్తూ లింగయ్య తాగిన మైకంలో రమేశ్‌పై దాడి చేశాడు. అదే క్రమంలో రమేశ్‌ను వ్యక్తిని బుతుకమ్మల వద్దకు ఎందుకు రానిస్తునానరని సాదం ఎల్లవ్వను ధూషించి, బెదిరించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ సంజీవ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేశారు. శుక్రవారం సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి విచారించగా, లింగయ్యకు జైలు శిక్ష విధించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

దండేపల్లి, ఫిబ్రవరి 7 : దండేపల్లి మండలం తాళ్లపేట సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లా వెల్గొండకు చెందిన భార్యాభర్తలు అక్కల శేఖర్, సునిత తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. శేఖర్, సునిత జన్నారం మండలంలోని రోటిగూడకు వెళ్లి, తిరిగి వెళ్తుండగా, తాళ్లపేట సమీపంలోకి చేరుకోగానే అటువైపు నుండి వస్తున్న ఇసుక ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. దీంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో లక్షెట్టిపేటకు తరలించారు. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## రైలు కిందపడి వివాహిత ఆత్మహత్య



భాగ్యవతి(ఫైల్)

బెల్లంపల్లి, ఫిబ్రవరి 7 : అనారోగ్యంతో బాధపడుతూ మనస్థాపానికి గురై, వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం కన్నాల రైల్వే ఫ్లై ఓవర్ వద్ద చోటుచేసుకున్నది. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ ఈ రాజేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. హన్మాన్‌బస్తీకి చెందిన రాళ్లబండి భాగ్యవతి(45) మూడేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. మందులు వాడినా నయం కాకపోవడంతో మనస్థాపానికి గురై, గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నది. భాగ్యవతికి భర్త, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ వెల్లడించారు.

## బెల్లం, పటిక పట్టివేత

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 7 : చింతలమానేపల్లి మండలం లంబాడిహెట్టి గ్రామంలోని నాటుసారా తయారీ దారులకు అక్రమంగా రవాణా చేస్తున్న బెల్లం, పటికను పట్టుకున్నట్లు కాగజ్‌నగర్ ఎక్సైజ్ సీఐ వీ రవి తెలిపారు. పక్కా సమాచారం మేరకు ఆటోను తనిఖీ చేయగా, 630 కిలోల బెల్లం, 10 కిలోల పటిక, 20 లీటర్ల నాటుసారా దొరికినట్లు పేర్కొన్నారు. వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. లంబాడిహెట్టి, ఈజ్‌గాం గ్రామాలకు చెందిన అజ్మీరా కరుణ, సాయి, రమేశ్, బుడే వేణుపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎక్సైజ్ శాఖ ఎస్ఐలు ఐ సురేశ్, పీ రాజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

కౌటాల, ఫిబ్రవరి 7 : సిర్పూర్ పోలీస్‌స్టేషన్ పరిధి కౌటాల నుంచి పెద్దపల్లి జిల్లాలోని జూలపల్లికి అక్రమంగా పశువులను తరలిస్తున్న బొలేరో వ్యాన్‌ను పట్టకున్నట్లు సిర్పూర్ ఎస్ఐ కమలాకర్ తెలిపారు. కౌటాల సీఐ ముత్యం రమేశ్ ఆదేశాల మేరకు పక్కా సమాచారంతో శుక్రవారం తెల్లవారుజామున పట్టుకొని, 5 పశువులను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కాగా, కుమ్మ కుమార్, కాంపెల్లి కరణ్, యజమానులు రాజమల్లు, వెంకట్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ దవాఖానకు కుర్చీల అందజేత

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 7 : క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్, క్రెడిట్ యాక్సిస్ ఫౌండేషన్ మైక్రో ఫైనాన్స్ కంపెనీ మంచిర్యాల బ్రాంచ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు శుక్రవారం 10 త్రీ సీటర్స్ స్టీల్ కుర్చీలను నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ లైజన్ ఆఫీసర్ రమేశ్ బాబు, ఏఎం రీల్ల చంద్రశేఖర్, బీఎం సంగర్ధన, దవాఖాన ఆర్ఎంవోలు భీష్మ, శ్రీధర్, వైద్య కళాశాల ప్రొఫెసర్ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## కిష్టాపూర్‌కు కలాం స్ఫూర్తి ప్లో బస్‌యాత్ర

జన్నారం, ఫిబ్రవరి 7 : మండలంలోని కిష్టాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు శుక్రవారం కలాం స్ఫూర్తి ప్లో బస్ యాత్ర చేరుకున్నది. ఈ యాత్రలో పాఠశాలలోని విద్యార్థులకు ఆధునిక సాంకేతికతను పెంపొందించేందుకు శాస్త్రీయ ఆసక్తిని పెంపొందించేందుకు సీఈవో మధుబాబు ఆధ్వర్యంలో చేపట్టిన యాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 16 రకాల ఆధునిక సాంకేతికతలతో కూడిన ప్రాక్టికల్స్‌ను ప్రత్యక్షంగా ప్రదర్శించి, విద్యార్థులను ప్రోత్సహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

తిర్యాణి, ఫిబ్రవరి 7 : కార్మికుల అపరిష్కృత సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ కార్మికవర్గానికి తీరని అన్యాయం చేశాయని ఆరోపించారు. గ్రామపంచాయతీ, సింగరేణి, హెల్త్ డిపార్ట్ మెంట్ స్కీం వర్కర్లు, మధ్యాహ్న భోజన, ఆర్టీసీ, హమాలీ, మున్సిపాల్, భవన నిర్మాణ కార్మికులు, సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని గద్దెనెక్కిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకోవడంలేదని విమర్శించారు. సింగరేణిలో రోజురోజుకూ రాజకీయ జోక్యం ఎక్కువవుతున్నదని పేర్కొన్నారు.